ఓపెన్ జిమ్, సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

యాదగిరిగుట్ట పట్టణంలో ఓపెన్ జిమ్ కోసం శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య

యాదగిరిగుట్ట, జనవరి23 : యాదగిరిగుట్ట పట్టణంలోని పలు ప్రాంతాల్లో గురువారం అభివృద్ధి పనులను ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ప్రారంభించారు. యాదాద్రి వాకర్స్ అర్బన్, రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో 4వ వార్డులో జనరల్ ఫండ్ కింద రూ. 10 లక్షలతో నిర్మించనున్న ఓపెన్ జిమ్, 2వ వార్డులోని కాటమయ్య దేవాలయం వద్ద జనరల్ ఫండ్ కింద రూ. 2.50 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధ, కౌన్సిలర్ సీస విజయకృష్ణగౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాటబత్తిని ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ గుండ్లపల్లి భరత్‌గౌడ్, వాకర్స్ అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలి

ఆత్మకూరు(ఎం) : పల్లెపహాడ్‌లో మాట్లాడుతున్న ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు చంద్రస్వామి

ఆత్మకూరు(ఎం) : ఈ నెల 27న భువనగిరిలో జరుగనున్న లక్ష డప్పులు, వేలగొంతుల జిల్లా స్థాయి డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎంఎస్పీ జిల్లా అధ్యక్షుడు నల్ల చంద్రస్వామి అన్నారు. మండలంలోని పల్లెపహాడ్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ... ప్రతి గ్రామం నుంచి మాదిగలతో పాటు ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తున్న ప్రతి ఒక్కరూ జిల్లాస్థాయి డప్పుల ప్రదర్శనలో పాల్గొనాలని కోరారు. ఎమ్మార్పీఎస్ నాయకులు లింగస్వామి, భిక్షపతి, శంకర్, ఎలేందర్, నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద ఎత్తున తరలిరావాలి : మంద శంకర్

యాదగిరిగుట్ట : ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో జరిగే వేల గొంతులు, లక్ష డప్పుల ప్రదర్శనలో భాగంగా ఈ నెల 27న జిల్లా కేంద్రంలో సన్నాహక డప్పుల ప్రదర్శనను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు మంద శంకర్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని సైదాపురం గ్రామంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆకారపు సుదర్శన్ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం ఎమ్మార్పీఎస్ సైదాపురం గ్రామ నూతన కమిటీని ఎన్నుకున్నారు. గ్రామ అధ్యక్షుడిగా పొలేపాక విష్ణు, అధికార ప్రతినిధిగా పులెపాక స్వామి, ప్రధాన కార్యదర్శిగా పులెపాక బాల మల్లేశ్, ఉపాధ్యక్షుడిగా గురువుల విజయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎమ్మార్పీఎస్ నాయకులు బొట్టు ప్రభాకర్, కన్నాయి బాబు, పులెపాక అంబేద్కర్, కన్నయ్య సుదర్శన్, గ్యార బాలకిరణ్, అరవింద్, పరశురాం, మల్లేశ్, విలేజ్, నవీన్ కుమార్, శివకృష్ణ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలి

మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ

చౌటుప్పల్, జనవరి 23 : చౌటుప్పల్‌లో డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయాలని, లేకపోతే మంత్రులను అడ్డుకుంటామని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లాపుడియా రాజు, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పల్లె మధు కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని షాదీఖానలో గురువారం ఎస్ఎఫ్ఐ 24వ మండల మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడి విద్యార్థులు డిగ్రీ చదువులకు హైదరాబాద్ వెళ్లి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకోసం తక్షణమే కళాశాలను ఏర్పాటు చేయాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న 8,300కోట్ల స్కాలర్‌షిఫ్ బకాయిలను విడుదల చేయాలని కోరారు. ఈ విషయంలో విద్యార్థులు రోడ్డెక్కి ధర్నాలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగాదేవి సైదులు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పల్లె శివకుమార్, నాయకులు బర్రె రాజు, మోహన్, లక్ష్మీపతి, బోదాసు నరేశ్, తీగుళ్ల శ్రీనివాస్, ప్రకాశ్, మనోజ్, శ్రావన్, వరుణ్, నగేశ్, కిశోర్, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు

ఆత్మకూరు(ఎం) : కొరటికల్ ఉన్నత పాఠశాలలో కబడ్డీ ఆడుతున్న బాలికలు

ఆత్మకూరు(ఎం), జనవరి23 : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కొరటికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, ఖోఖో పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి : గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర హైస్కూల్‌లో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. కబడ్డీ, ఖోఖో పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలి

ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను సందర్శించిన అధికారులు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 23 : గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పాపులేషన్ రీసెర్చ్ కమిటీ అధికారులు కార్తీక్, దేవరాజ్, ఆయుష్మాన్ ఆరోగ్య ప్రోగ్రామ్ ఆఫీసర్, డిప్యూటీ డీఎంహెచ్ శిల్పని సూచించారు. మండలంలోని అనంతారం గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను గురువారం వారు సందర్శించి మాట్లాడారు. నాన్ కమ్యూనికేషన్ డిసీస్ అయిన బీపీ, షుగర్ పేషెంట్లకు సకాలంలో పరీక్షలు నిర్వహించి మందులను అందించాలన్నారు. ఆరోగ్య మందిర్‌లో అందుతున్న వైద్య సేవలపై ఆరా తీసి, పల్లె దవాఖానలో అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ యామినిశృతి, కొండ, మురళీమోహన్, విజయ, రేణుక, వసుధ, సురేశ్‌కుమార్, రమాదేవి, ఆశ కార్యకర్తలు శోభ, లింగలక్ష్మి, కల్పన, విజయ, అరుణ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

వధువు కావలెను

ఆర్య వైశ్య అబ్బాయి 36 M.Ed. పార్ట్ టైమ్ లెక్చరర్, వ్యవసాయం, 22 వేలు, ఆస్తి 70 లక్షలు, నల్లగొండ, వీరయ్య 9121325068, కోమట్ల అమ్మాయి కావలెను 1వ, M9HB, మునుగోడు రోడ్డు కు వ్రాయండి.
NLG-340012

PLOT FOR SALE

★ యాదాద్రి టెంపుల్‌కి సమీపంలో మోత్కూర్ రోడ్, చీమల కొండూరులో రూ. 3,999/–లకే గజం భూమి అమ్మబడును. ఈ ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. Ph: 7989747927.
NT-327005

WANTED

★ త్రినేత్ర హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్లను, చంటిపిల్లలను చూసుకొనుటకు వర్కర్లు, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం కలదు. జీతం: 18K. Ph: 8520980099 / 8520874499.
NT-327009-All

CHANGE OF NAME

I, SHEIK HAZEERA, W/o. Shaik Jani, H.No.2-26, Seetharama puram (V), Chilkur (M), Suryapet (Dist.), Have changed my name from HAZEERA to SHEIK HAZEERA for all future purposes.

CHANGE OF NAME

I, SHAIK JOHNBHE, W/o. Shaik Babu, H.No.2-26, Seetharama puram (V), Chilkur (M), Suryapet (Dist.), Have changed my name from SHAIK JANIBEE TO SHAIK JOHN BHE for all future purposes

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

'పది'లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

- కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి కలెక్టరేట్, జనవరి 23 : పదో తరగతి వార్షిక పరీక్షలకు విద్యార్థులను నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా తయారు చేయాలని కలెక్టర్ హనుమంతరావు ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయం నుంచి ప్రభుత్వ, స్థానిక సంస్థల, ఆదర్శ పాఠశాలల, కేజీబీవీ, సంక్షేమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు గురువారం ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించి మాట్లాడారు. పదో తరగతి ఫలితాల్లో జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలుపాలన్నారు. విద్యార్థులకు పంపిణీ చేసిన అభ్యాస దీపికల ద్వారా ప్రాక్టీస్ చేయించాలని, తరచూ స్లిప్ టెస్ట్‌లు పెట్టి వారిలో పరీక్షల పట్ల భయం తొలగించాలని తెలిపారు. జిల్లా విద్యాశాఖాధికారి సత్యనారాయణ, సహాయ సంచాలకులు ఎన్.ప్రశాంత్‌రెడ్డి, జిల్లా కామన్ పరీక్షల సెక్రటరీ పాండునాయక్, అకడమిక్ మానిటరింగ్ అధికారి జె.శ్రీనివాసులు, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, కమ్యూనిటీ మొబైల్జింగ్ కోఆర్డినేటర్ లింగారెడ్డి, వివిధ మండలాల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

తాసీల్దార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీ

మోటకొండూర్ తాసీల్దార్ కార్యాలయంలో అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వీరారెడ్డి

మోటకొండూర్, జనవరి 23: తాసీల్దార్ కార్యాలయంలో గురువారం జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. గతంలో ఆన్‌లైన్ ద్వారా రేషన్‌కార్డులో పేర్ల చేర్పుకి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పరిశీలించి, సంబంధిత వెబ్‌సైట్‌లో రేషన్ కార్డుల్లో పేర్లను చేర్పు చేయాలని సూచించారు. రైతు భరోసాకి దరఖాస్తు చేసుకున్న వారి వివరాలను పూర్తి స్థాయిలో సేకరించాలన్నారు. అనంతరం సంక్షేమ పథకాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. డీటీ జయమ్మ, ఆర్ఐ వెంకటరామారావు, సీనియర్ అసిస్టెంట్ ప్రదీప్ తదితరులు ఉన్నారు.

ట్రస్మా నుంచి పగిడాల జలంధర్‌రెడ్డి బహిష్కరణ

సమావేశంలో మాట్లాడుతున్న ట్రస్మా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్.రెడ్డి

భువనగిరి అర్బన్, జనవరి 23: ట్రస్మా రాష్ట్ర ఆదేశాలు పాటించకుండా సంఘ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడిన ట్రస్మా జిల్లా అధ్యక్షుడు పగిడాల జలేందర్‌రెడ్డిని బహిష్కరిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్ఎన్.రెడ్డి అన్నారు. పట్టణంలోని ఓ పాఠశాలలో గురువారం నిర్వహించిన ట్రస్మా ముఖ్య నాయకుల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ట్రస్మా సంఘంలోని ప్రతి సభ్యుడు రాష్ట్ర ప్రభుత్వ విద్యాశాఖ నియమాలు పాటిస్తూ విద్యాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ట్రస్మా అధికార ప్రతినిధి చింతల రాంచందర్, రాష్ట్ర కోశాధికారి శ్రీకాంత్, ట్రస్మా ఉమ్మడి రాష్ట్ర వ్యవస్థాపకులు కందాళ పాపిరెడ్డి, ముఖ్య సలహాదారు అనంతరెడ్డి, జిల్లా సభ్యులు మెరుగు మధు, వెంకటేశం, గాదె సోమిరెడ్డి, రంగారావు, సురేశ్ పాల్గొన్నారు.

క్రీడా సాంస్కృతికోత్సవాల ప్రచార పత్రాలను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సామేల్

రాష్ట్ర స్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలను విజయ వంతం చేయాలి

మోత్కూరు, జనవరి 23: ఫిబ్రవరి 8,9,10 తేదీల్లో రాష్ట్ర స్థాయి వాలీబాల్, ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రీడా సాంస్కృతికోత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. మోత్కూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం క్రీడా సాంస్కృతి కోత్సవాల ప్రచార పత్రాలను అవిష్కరించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ గుర్రం కవిత, ఇండియన్ రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి, వైస్ చైర్మన్ వెంకటయ్య, ఎంఈఓ గోపాల్‌రెడ్డి, ప్రముఖ రచయిత అభినయ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎస్ఐ అనిల్ కుమార్‌కు సన్మానం

రాజాపేట, జనవరి 23 : మండల ఎస్ఐగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన అనిల్‌కుమార్‌ను గురువారం దళితరత్న అవార్డు గ్రహీత, ఎంఈఎఫ్ జిల్లా ఇన్‌చార్జి ఇంట మహేశ్‌మాదిగ మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందించి శాలువాతో సన్మానించారు.

ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలి : సీపీఎం

మాట్లాడుతున్న సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు నరసింహ

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23 : పట్టణ కేంద్రంలో ఇల్లు లేని పేదలందరికీ ఇళ్ల స్థలాలతోపాటు ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు కొండమడుగు నరసింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణ కేంద్రంలో గురువారం పట్టణ శాఖ సమావేశంలో మాట్లాడారు. అనేక సంవత్సరాలుగా ఉపాధి కోసం వివిధ ప్రాంతాల నుంచి పేదలు వలస వచ్చారని, సరైన ఉపాధి లేక కిరాయి చెల్లించక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ ఉపాధి హామీ పథకం పట్టణ కేంద్రంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సీపీఎం నుంచి పలువురు సీపీఎంలో చేరారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మంచాల మధు, నాయకులు పొనమోని కృష్ణ, వడ్డేపల్లి యాదగిరి, బుగ్గ లక్ష్మమ్మ, పుడుత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో వెల్లంకి విద్యార్థికి తృతీయ స్థానం

వర్షిత్‌కు ప్రశంసాపత్రం అందిస్తున్న కేంద్రీయ విద్యాలయ ప్రిన్స్‌పాల్ చంద్రమౌళి

రామన్నపేట, జనవరి23 : జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన పరాక్రమ్ దివస్ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల్లో మండలంలోని వెల్లంకి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన పదో తరగతి విద్యార్థి దేశబోయిన వర్షిత్ మూడో స్థానం సాధించాడు. కేంద్రీయ విద్యాలయం భువనగిరి ప్రిన్స్‌పాల్ చంద్రమౌళి చేతుల మీదుగా బహుమతి, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు వర్షిత్‌ను అభినందించారు.

వంగాలలో క్షుద్రపూజల కలకలం

గుండాల, జనవరి 23 : మండలంలోని వంగాల గ్రామంలో గురువారం తెల్లవారు జామున గుర్తుతెలియని వ్యక్తులు చేసిన క్షుద్రపూజలు కలకలం రేపాయి. వంగాల గ్రామ బిక్కేరు వాగులో గుర్తుతెలియని వ్యక్తులు గురువారం తెల్లవారుజామున క్షుద్రపూజలు చేసి వాగులో పసుపును దారగా పోసి పసుపు, కుంకుమతో కూడిన వివిధ రకాల వస్తులను గుంతలో వేశారు. అటుగా పొలం వద్దకు వెళ్తున్న ఓ రైతు గమనించి గ్రామస్తులకు తెలియజేశారు. గ్రామస్తుల ద్వార విషయం తెలుసుకున్న ఎస్ఐ సైదులు ఘటన స్థలానికి చేరుకుని క్షుద్రపూజలు జరిగిన ప్రాంతాన్ని పరిశీలించారు. కాగా వంగాలలో గుప్తనిధుల తవ్వకాలు జరిగినట్లు జోరుగా ప్రచారం కావడంతో ఘటనపై ఎస్ఐ సైదులు మాట్లాడుతూ గుప్తనిధుల తవ్వకాల వదంతులను ప్రజలు నమ్మవద్దన్నారు. ఏమైనా అనుమానాస్పద విషయాలు ఉంటే పోలీసులకు తెలియజేయాలని గ్రామస్తులకు తెలిపారు.

చేనేత కార్మికులను ఇబ్బందికి గురిచేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వినతి

భువనగిరి అర్బన్ : చేనేత కార్మికులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై చర్య తీసుకోవాలని కోరుతూ పట్టణ పద్మశాలి చేనేత కార్మికులు గురువారం భువనగిరి ఏఎంసీ ప్రమాణ స్వీకారానికి హాజరైన మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుకు వినతి పత్రం అందజేశారు. అర్బన్‌కాలనీలో మెరుగు లక్ష్మీనారాయణ గత 40 సంవత్సరాల నుంచి పవర్‌లూమ్స్ చేనేత వృత్తిని చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడని, ఆ పవర్ లూమ్స్ నుంచి కాలుష్యం వస్తున్నదని పవర్‌లూమ్స్‌ను తొలగించాలని కొందరు వ్యక్తులు భువనగిరి మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేయడంతో నోటీసులు జారీ చేశారని, పవర్‌లూమ్స్ తొలగించాలని ఫిర్యాదు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో మంత్రిని కోరారు. వినతి ఇచ్చిన వారిలో పట్టణ పద్మశాలి సంఘం సభ్యులు ఉన్నారు.

అభివృద్ధికి ఆమడ దూరంలో భువనగిరి మున్సిపాలిటీ : సీపీఎం

భువనగిరి అర్బన్, జనవరి 23: భువనగిరి మున్సిపాలిటీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ అన్నారు. పట్టణంలోని అర్బన్‌కాలనీలో సీపీఎం పట్టణ కమిటీ, అర్బన్‌కాలనీ డెవలప్‌మెంట్ ఫోరం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన నిరాహార దీక్షలను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆసియా ఖండంలోనే అతిపెద్ద కాలనీగా పేరుగాంచిన అర్బన్‌కాలనీ అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నిర్వహిస్తున్న గ్రామ సభల్లో ప్రజా సమస్యలు పరిష్కారం మాట పక్కకు పెడితే నూతన సమస్యలు వెలుగులోకి వస్తున్నాయని అన్నారు. అర్బన్‌కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బంది లేకుండా అండర్‌పాస్ రోడ్డు, వాటర్ ట్యాంక్, ఇంటింటికీ నల్ల సౌకర్యం, శ్మశాన వాటిక, పోచమ్మ టెంపుల్ మీదుగా ముత్తిరెడ్డిగూడెం వెళ్లే రోడ్డు మార్గం వరకు బీటీరోడ్డు నిర్మించాలని డిమాండ్ చేశారు. నాయకులు మాటూరి బాలరాజు, మాయ కృష్ణ, వెంకటేశ్, దయ్యాల నర్సింహ, పల్లెర్ల అంజయ్య, గంధమల్ల మాతయ్య, రాజు పాల్గొన్నారు.

ఛాయా సోమేశ్వరాలయాన్ని సందర్శించిన పురావస్తుశాఖ డైరెక్టర్

రామగిరి, జనవరి 23 : నల్లగొండ సమీపంలోని పానగల్ ఛాయా సోమేశ్వరాలయాన్ని గురువారం రాష్ట్ర పురావస్తుశాఖ డైరెక్టర్ కుర్ర లక్ష్మి సందర్శించారు. ఆలయ పరిసరాలను పరిశీలించారు. రాబోయే కాలంలో ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని, ఆలయ భూముల వివరాలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందిస్తామన్నారు. ఆమె వెంట ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ గంట్ల అనంతరెడ్డి, అధికారులు ఉన్నారు.

భువనగిరిలో మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, పక్కన ఎమ్మెల్యేలు బీర్ల అయిలయ్య, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి

రైతుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు
- భువనగిరి, వలిగొండ వ్యవసాయ మార్కెట్ కమిటీల ప్రమాణ స్వీకారం

భువనగిరి అర్బన్/వలిగొండ, జనవరి 23 : రైతుల అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు అన్నారు. భువనగిరిలో, వలిగొండలో గురువారం ఆయా వ్యవసాయ మార్కెట్ కమిటీల నూతన పాలక వర్గం ప్రమాణ స్వీకార మహోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 26 నుంచి రైతు భరోసా, భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను ఇవ్వబోతున్నామని తెలిపారు. ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల్లో వ్యవసాయ భూములకు సాగు నీరు, రహదారులతో పాటు మౌలిక వసతులు కల్పిస్తామని చెప్పారు. మార్కెట్ కమిటీ యార్డులకు గోదాములు, కాంప్లెక్స్ భవనాలు మంజూరు చేస్తామని అన్నారు. ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, భువనగిరి, నకిరేకల్ ఎమ్మెల్యేలు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, వేముల వీరేశంతోపాటు పాల్గొని మాట్లాడారు. భువనగిరి ఏఎంసీ నూతన చైర్‌పర్సన్ కునుకుంట్ల రేఖ, వైస్ చైర్మన్ రాజేశ్, జడ్పీ సీఈఓ శోభారాణి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, గ్రంథాలయ చైర్మన్ అవెజ్ చిస్తీ, మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, వలిగొండ మండల వ్యవసాయ మార్కెట్ కమిటి నూతన చైర్మన్ బీమా భూక్యానాయక్, వైస్ చైర్మన్ సింగిరెడ్డి మల్లారెడ్డి, పాలకవర్గ సభ్యులు గుండు దానయ్య, జక్క దామోదర్‌రెడ్డి, రాచమల్ల తిరుపతయ్య, జూకంటి శివమ్మ, ఉక్కుర్తి చంద్రయ్య, బోయిన యాదయ్య, గజ్జనపల్లి నరేందర్‌రెడ్డి, దిండిగల్ల సత్తయ్య, కర్నాటి లింగస్వామి, పెద్దగోని వెంకటేశం, తౌటం నరహరి, నాగెల్లి కృష్ణమూర్తి, చిట్టెడి వెంకట్‌రాంరెడ్డి పాల్గొన్నారు.

దేశభక్తి భావాలపై అవగాహన కల్పించాలి

ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేసిన కేంద్రీయ విద్యాలయ సిబ్బంది

భువనగిరి అర్బన్, జనవరి 23 : దేశం కోసం ప్రాణ త్యాగ్యం చేసిన వ్యక్తుల చరిత్ర, దేశభక్తి భావాలపై విద్యార్థులకు అవగాహన కల్పించాలని ఇన్‌క్లూజివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ కో–ఆర్డినేటర్ లింగారెడ్డి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పట్టణ పరిధిలోని కేంద్రీయ విద్యార్థులో గురువారం ఇంటర్ స్కూల్ క్విజ్ కాంపిటీషన్‌ను 9 నుంచి 12వ తరగతి వరకు విద్యార్థులకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతోపాటు పోటీ పరీక్షల్లో పాల్గొనడంతో ఉత్సాహం, జ్ఞానం, విమర్శనాత్మక ఆలోచనశక్తి పెరుగుతుందన్నారు. అనంతరం పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కేంద్రీయ విద్యాలయ ప్రధానోపాధ్యాయుడు ఎన్.చంద్రమౌళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేతాజీ జయంతి

భూదాన్‌పోచంపల్లిలో నేతాజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ సుభాష్ చంద్ర బోస్ విగ్రహానికి గురువారం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో నాయకులు తడక వెంకటేశం, గునిగంటి రమేశ్‌గౌడ్, సాహేశ్‌కుమార్, వేముల పాండు, కుడికాల రామనరసింహ, శెట్టి శ్రీనివాస్, వంగూరి పాండు, వంగూరి రాజు, శెట్టి నాగరాజు, గునిగంటి వెంకటేశ్, ముప్పిడి శీను, చెరుకు ఆనంద్, కీర్తి సంజీవ, కొండ భాస్కర్, శ్రీనివాస్, ధీరజ్ పాల్గొన్నారు.

నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో

ఆత్మకూరు(ఎం) : నేతాజీ సుభాశ్‌చంద్రబోస్ జయంతి సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ఆయన విగ్రహానికి నేతాజీ యువజన మండలి ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యువజన మండలి అధ్యక్ష, కార్యదర్శులు శంతన్‌రాజు, మురళీకృష్ణ, మాజీ సర్పంచ్ నగేశ్, మాజీ ఎంపీటీసీ కవిత, యువజన సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

500 మందికి వైద్య పరీక్షలు

రోగిని పరీక్షిస్తున్న డాక్టర్

భూదాన్‌పోచంపల్లి, జనవరి 23 : పట్టణ కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ప్రాగ్మా హాస్పిటల్, లాలిత్యం పిల్లల హాస్పిటల్ సౌజన్యంతో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 500 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గునిగంటి రమేశ్‌గౌడ్, నాయకులు మక్తాల వెంకటేశ్, శెట్టి శ్రీనివాస్, సత్యనారాయణ, డబ్బీకార్ సాహేశ్ కుమార్, వేముల పాండు, రామ్‌నరసింహ, వంగూరి పాండు, గునిగంటి వెంకటేశ్, శేఖర్ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధ్యాయుల పదవీ విరమణ వయస్సు పెంపు ఆలోచనను విరమించుకోవాలి'

మోత్కూరు, జనవరి 23: ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన హామీ ప్రకారం సీపీఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించాలని వరంగల్, ఖమ్మం, నల్లగొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పన్నాల గోపాల్‌రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మోత్కూరు, నార్కట్‌పల్లిలో ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం మంత్రులతో కమిటీని వేసినా ఇప్పటికీ పరిష్కారం కాలేదన్నారు. కార్యక్రమంలో సాగర్, మురళి పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

భువనగిరి కలెక్టరేట్, జనవరి 23 : అనారోగ్యంతో మృతి చెందిన మండలంలోని తుక్కాపురం గ్రామానికి చెందిన వేముల లక్ష్మీనర్సమ్మ కుటుంబానికి బీఆర్ఎస్ జిల్లా నాయకుడు ర్యాకల శ్రీనివాస్ దాతృత్వంతో రూ, 5వేల ఆర్థిక సాయాన్ని బీఆర్ఎస్ మండలాధ్యక్షులు జనగాం పాండు గురువారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు నోముల పద్మామహేందర్‌రెడ్డి, పుట్ట అరుణా వీరేశ్‌యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు రాసాల మల్లేశ్‌యాదవ్, నల్లమాసు శారదాసత్యనారాయణగౌడ్, మాజీ ఉప సర్పంచ్ ముంత సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకులు రాసాల శేఖర్, జనగాం మహేశ్, బాత్క అశోక్, హీరేకార్ నాగరాజు, జనగాం అశోక్, ముంత రమేశ్, సందీప్, రాములు, కృష్ణ పాల్గొన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

చౌటుప్పల్, : చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి గ్రామానికి చెందిన ఊదరి శ్రీనివాస్ ఇటీవల మృతి చెందాడు. తన స్నేహితులు 2000–21 పదో తరగతి బ్యాచ్ విద్యార్థులు సేకరించిన రూ.33వేలను గురువారం శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందించారు. ఊడుగు నాగరాజు గౌడ్, వర్కాల వెంకటేశం గౌడ్, కేతరాజు మల్లేశ్, బెడదం లింగస్వామి, గ్యార సుధాకర్, ఊదరి వెంకటేశ్, దాసరి నరేందర్, అంతటి శివలింగం గౌడ్, డి.తిరుమలేశ్ తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : ఆర్థిక సాయం అందిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాండు

ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న దాతలు

వాట్సాప్ ద్వారా..

: మండల కేంద్రానికి చెందిన కొండ శ్రీకాంత్ రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందాడు. మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని కోరుతూ.. గ్రామానికి చెందిన యాస గోవర్ధన్‌రెడ్డి కృషితో మన ఆత్మకూరు(ఎం) వాట్సాప్ గ్రూప్ ద్వారా సమాచారం అందించాడు. దీంతో స్పందించిన దాతలు తోచిన సహకారాన్ని అందించారు. దాతలు అందించిన రూ.47,300 గురువారం మృతుని కుటుంబానికి అందజేశారు.

వలిగొండ : మండలంలోని లోతుకుంట కేజీబీవీ పాఠశాలలో వంట మనిషిగా పని చేస్తున్న మహిళ దవనబోయిన మల్లమ్మ వంట చేస్తుండగా ప్రమావశాత్తు మంటలంటుకొని తీవ్రంగా గాయపడి మృతి చెందగా ఆమె కుటుంబ సభ్యులకు సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రూ.14 వేలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు మంగ పాండరి, తిరుపతి, చందర్, రాంబాబు, వెంకటేశ్, శైలజ, సుజాత, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.